## క్లుప్తంగా

### ఆదిత్యుని సన్నిధిలో ఏపీఎస్పీ డీఐజీ



దీఐజీకి జ్ఞాపిక అందజేస్తున్న అర్చకులు

అరసవల్లి : ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామిని ఏపీ ఎస్పీ బెటాలియన్ రేంజ్ డీఐజీ సీహెచ్ వెంకటేశ్వర్లు కుటుంబసమేతంగా గురువారం దర్శించుకున్నారు. సిబ్బంది ప్రత్యేక స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. కార్యక్రమంలో అర్చకులు ఇప్పిలి సాందీప్‌శర్మ, బి.ఎస్.చక్రవర్తి పాల్గొన్నారు.

### 'కర్మ' నాటికకు ద్వితీయ బహుమతి



బహుమతులు అందుకున్న కళాకారులు

శ్రీకాకుళం కల్చరల్: ఇటీవల బిలాయ్‌లో జరిగిన నాటక పరిషత్ పోటీల్లో శ్రీకాకుళం నగరానికి చెందిన లలితశ్రీ కళాసమితి ఆధ్వర్యంలో ప్రదర్శించిన 'కర్మ' నాటిక ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా ఎంపికై బహుమతి దక్కించుకుంది. పీఎంకేఎం కళాపరిషత్, ఒంగోలు, కళాంజలి కుటుంబం బిలాయ్ సంయుక్త నిర్వహణలో నిర్వహించిన ఈ నాటక పోటీలలో కర్మ నాటిక దర్శకులు ఎల్.రామలింగస్వామి, నటుడు కలగ గణేష్ యాదవ్‌లు బహుమతులు అందుకున్నారు.

### జన ఔషధి కేంద్రం ప్రారంభం



జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజలకు తక్కువ ధరకు నాణ్యమైన మందులు అందజేస్తున్న జన ఔషధి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తెలిపారు. లావేరు మండలం వెంకటాపురంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన ఔషధి కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మందులన్నీ తక్కువ ధరకు నాణ్యమైనవి జనరిక్‌లో లభిస్తాయన్నారు. ప్రజలు పీఏసీఎస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం వైద్యులు జనరిక్ మందులకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బూరాడ చిన్నారావు, పార్టీ నాయకులు రొక్కం బాలకృష్ణ, మీసాల శ్రీనివాసరావు, మహంతి విజయలక్ష్మి, బొంతు యల్లంనాయుడు, వాల్లె దాలినాయుడు, మీసాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


### సేవలే గుర్తింపునిస్తాయి



తహశీల్దార్ రామారావును సన్మానిస్తున్న దృశ్యం

గార: ఉద్యోగికి సేవలే గుర్తింపునిస్తాయని గార డిప్యూటీ తహశీల్దార్ సీహెచ్‌జీవీవీ ప్రసాదరావు అన్నారు. గురువారం తహశీల్దార్ జెన్ని రామారావు విజయనగరం జిల్లా డెంకాడకు బదిలీ అయిన నేపథ్యంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గార మండల ప్రజలు చాలా సౌమ్యులని, ఇక్కడ పనిచేయడం చాలా ఆనందాన్నిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్వేయర్, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

### విషయ పరిజ్ఞానం కీలకం




పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న గుండ శివ

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు విషయ పరిజ్ఞానం, సాంకేతిక అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అమెరికాకు చెందిన కాలిఫోర్నియా ఎనర్జీ కమిషన్ కమిషనర్ గుండ శివ అన్నారు. ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్‌లో ఎనర్జీ మేనేజ్‌మెంట్, ఆడిట్ అంశాలపై గురువారం సెమినార్ నిర్వహించారు. సెమినార్‌కు రీసోర్స్ పర్సన్‌గా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎనర్జీ అన్నది కీలకమన్నారు. పరిశ్రమలు, వ్యవసాయం, ఇతర సేవా రంగాలన్నీ ఎనర్జీపై ఆధార పడుతున్నాయన్నారు. వినియోగం, ఉత్పత్తులు రెండూ కీలకమన్నారు. విద్యార్థులు విషయ పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సీవీ రమణమూర్తి, మేనేజ్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- రణస్థలంలో పార్టీ కార్యాలయం ప్రారంభంలో జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్ కుమార్

రణస్థలం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పని చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని జే.ఆర్.పురం పంచాయతీ దన్నాపేట కూడలిలో ఎచ్చెర్ల నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోని వచ్చిన తరువాత గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, జగనన్న పాల వెల్లువ కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు కొత్తగా ఏర్పాడ్డాయన్నారు. గ్రామ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో ఇంటికే సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. అన్ని వర్గాలకు నామినేటెడ్ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం లభించిందన్నారు. చంద్రబాబు, పవన్ మోసపూరిత హామీలతో తిరుగుతారని అటువంటి వాటిని క్షేత్రస్థాయిలోనే తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 2024లో జగనన్నే మరలా సీఎంగా చేయాలనే సంకల్పంతో పని చేయాలన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు లంకలపల్లి ప్రసాద్, బస్వ దురుగుబాబు, ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, లావేరు, జి.సిగడాం మండల ప్రత్యేక ఆహ్వానితులు రొక్కం బాలకృష్ణ, మీసాల వెంకటరమణ, రణస్థలం, లావేరు, జి.సిగడాం జెడ్పీటీసీ సభ్యులు టొంపల సీతారాం, మీసాల సీతంనాయుడు, కాయల వెంకటరమణ, పార్టీ మండల అధ్యక్షులు మహంతి పెదరామినాయుడు, దన్నాన రాజినాయుడు, ముద్దాడ శంకర్, జేసీఎస్ ఇంచార్జ్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 4న సహస్ర కోలాట ప్రదర్శన



కళింగ వైశ్య మహిళా సంఘానికి రు.50వేలు అందిస్తున్న సూరిబాబు

శ్రీకాకుళం కల్చరల్: మహిళాభ్యున్నతితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా కళింగ వైశ్య మహిళలంతా చైతన్యం కావాలని రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు అన్నారు. జిల్లా కళింగ వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం కళింగ వైశ్య కల్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 4న 1008 మంది మహిళలతో కోలాట ప్రదర్శన చేపట్టనుండటం అభినందనీయమన్నారు. కళింగ వైశ్య మహిళా సంఘం చేపట్టనున్న కార్యక్రమాలకు తన వంతు సాయం తప్పక ఉంటుందన్నారు. అనంతరం తన గౌరవ వేతనం నుంచి రూ.50వేలు సాయం అందించారు. మహిళా సంఘం అధ్యక్షులు మల్లా పద్మజ మాట్లాడుతూ వేలాది మంది భాగస్వామ్యంతో వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కోసం సహస్ర కోలాటం ప్రదర్శన నిర్వహించనున్నామని చెప్పారు. కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. కళింగ వైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోణార్క్ శ్రీను మాట్లాడుతూ తమ వీ మార్టు సంస్థ ద్వారా మహిళలందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తంగుడు నాగేశ్వరరావు, ఉన్న నాగరాజు, కోరాడ హరగోపాల్, కోరాడ రమేష్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి లాడె శాంతిప్రియ, ట్రెజరర్ తంగుడు జ్వాల, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళాసు కవిత, పీఆర్‌ఓ కిల్లాం శెట్టి తిరుమల శ్రీదేవి, బోర్డు ఆఫ్ చైర్‌పర్సన్ కోరాడ ఆశాలత, ఉన్న రాజశ్రీ, కిల్లంశెట్టి రాణి, కిల్లంశెట్టి ధనలక్ష్మీ, కోరాడ పద్మజ, బోయిన త్రివేణి, బోయిన దివ్య తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌కు సత్కారం



కలెక్టర్‌ను సత్కరించిన స్వాతీ సోమనాథ్

శ్రీకాకుళం పాతబస్టాండ్: కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్ బదిలీపై విజయవాడ వెళ్తున్న సందర్భంగా సంప్రదాయం నృత్య కళాశాల డైరెక్టర్ స్వాతీ సోమనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి వీడ్కోలు పలికారు. అనంతరం దుశ్శాలువతో సత్కరించారు. నగరానికి చెందిన విద్యాసంస్థల ప్రతినిధి జామి భీమశంకరరావు కూడా మర్యాదపూర్వకంగా కలిసి అగ్ని ఖడ్గం అనే పుస్తకాన్ని అందజేశారు.

## అవ్వాతాతల ఆనందమే ప్రభుత్వ లక్ష్యం



రణస్థలం: పింఛన్ అందజేస్తున్న వలంటీర్ మంగమ్మ



శ్రీకాకుళం రూరల్: పింఛన్లు అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురంలో వృద్ధురాలు పట్నాన చిన్నమ్మడుకు పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీర్ బొడిగి మధు

శ్రీకాకుళం రూరల్: అవ్వాతాతల ఆనందమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మండల పరిధిలోని రాగోలులో గురువారం వృద్ధులకు రూ.3 వేలు చొప్పున పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకటో తారీఖున పెన్షన్, అత్యధికంగా ఇచ్చే ప్రభుత్వం ఒక్క జగనన్న సర్కారేనని స్పష్టం చేశారు. , శ్రీకాకుళం నియోజకవర్గ అభివృద్ధి మంత్రి ధర్మాన ప్రసాదరావుతోనే జరుగుతోందన్నారు. తెలుగు దేశం పార్టీ నేతల మాయమాటలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు చిట్టి జనార్దన్‌రావు, సర్పంచ్ గేదెల చెంగల్వరావు, మాజీ సర్పంచ్ యజ్జల గురమూర్తి, గుండ భాస్కరరావు, గూడేం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత**

రణస్థలం: మండలంలోని వల్లభరావుపేట గ్రామానికి చెందిన వృద్ధాప్య పింఛన్‌దారుడు గడి అప్పలనాయుడు విశాఖపట్నంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామ వలంటీర్ నొగట్ల మంగమ్మ అక్కడకు వెళ్లి పింఛన్ అందజేశారు.

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలో పింఛన్లు పంపిణీ గురువారం చేపట్టారు. తెల్లవారు జాము నుంచి గ్రామ వలంటీర్లు పింఛన్లు అందజేశారు.

### రిమ్స్ అన్నపూర్ణ సేవకు విరాళం

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని హయాతినగరానికి చెందిన కిల్లాన మోహన వంశీ, యోజన దంపతులు తమ కుమారులు లక్ష్యరాఘవ, లవిత్ ఆదిత్యల జన్మదినం సందర్భంగా రిమ్స్ అన్నపూర్ణ నిత్యాన్నదాన పథకానికి గురువారం రూ.10వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో అన్నపూర్ణ పథకం అధ్యక్షుడు గంగుల రమణబాబు, కిల్లాన ఫల్గుణరావు, కాయిత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### సంఘం డబ్బులు సొంతానికి !

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట గ్రామానికి చెందిన స్వయం సహాయ సంఘాల పొదుపు, వాయిదాల డబ్బులు (రూ.9.50 లక్షలు) వెలుగు సీఏఫ్ వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు సమాచారం. ఈ అంశం చర్చనీయ అంశంగా మారింది. స్త్రీనిధి, సమాజిక భద్రత పెట్టుబడి నిధులు.. అప్పులకు సంబంధించి కొన్ని నెలలుగా స్వయం సహాయ సంఘాల సభ్యులు నుంచి తీసుకుని బ్యాంకుకు చెల్లించ కుండా సొంత అవసరాలకు వినియోగించారు. బ్యాంకు ఖాతాల్లో జమచేసిన రసీదులు సభ్యులకు అందజేయలేదు. ఈ నేపథ్యంలో సీఏఫ్ ఇంటికి వెళ్లి మహిళలు నిలదీశారు. గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధి వద్ద పంచాయతీ పెట్టగా, కొన్ని నెలల్లోనే డబ్బులు మొత్తం చెల్లించనున్నట్లు హామీ ఇచ్చారు. సంఘాల సభ్యులు ఆందోళన చెందుతున్నారు. మండలం వెలుగు ఏపీఎం ఆర్.రామ్మూర్తి వద్ద ఈ విషయం ప్రస్తావించగా.. ఈ సమస్య తన దృష్టికి వచ్చిందన్నారు. ఆమె కొన్ని రోజుల్లో చెల్లించకపోతే తదుపరి శాఖాపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

### పెట్రోల్ బంకుల్లో భద్రతకు ప్రాధాన్యం

ఎచ్చెర్ల క్యాంపస్: పెట్రోల్ బంకుల్లో భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు జేఆర్‌పురం సీఐ జి.రామచంద్రరావు అన్నారు. ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్‌లో గురువారం పెట్రోల్ బంకు యజమానులు, మేనేజర్లుతో సమీక్ష నిర్వహించారు. పెట్రోల్ బంకుల్లో నాణ్యతాప్రమాణాలతో కూడిన నైట్ మోడ్ సీసీ కెమెరాలు వినియోగించాలన్నారు. హైవే పెంట్రోలింగ్ రాత్రులు ఉంటుందన్నారు. పెట్రోల్ బంకుల్లో డిజటల్ పేమెంట్ విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నగదు అధిక మొత్తంలో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## సాక్షి స్పెల్-బీలో విద్యార్థిని ప్రతిభ



మహతి మణిబాలను అభినందిస్తున్న పాఠశాల చైర్మన్ మధుసూదన్

శ్రీకాకుళం న్యూకాలనీ: సాక్షి మీడియా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాక్షి స్పెల్-బీ పోటీల్లో శ్రీకాకుళం నగరంలోని బ్యాంకర్స్ కాలనీలో విశాఖ స్కూల్‌లో చదువుతున్న తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎస్.మహతి మణిబాల సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. జనవరి 7న విశాఖపట్నంలో జరిగిన రీజనల్ స్థాయి పోటీల్లో విజేతగా నిలవడంతో త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. మహతి మణిబాలను పాఠశాల చైర్మన్ డాక్టర్ కె.మధుసూదన్, హెచ్‌ఎం పి.రామారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## బాలలకు పౌష్టికాహారం తప్పనిసరి



పిల్లలతో మాట్లాడుతున్న డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి సన్యాసినాయుడు

శ్రీకాకుళం పాతబస్టాండ్: పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. గురువారం బాలసదన్, శిశు గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో బాలసదన్ సూపరింటెండెంట్ పుణ్యవతి మ్యాట్రిన్ సుజాత, శిశుగృహ మేనేజర్ నరేష్, సోషల్ వర్కర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరాలి

జి.సిగడాం: ఇంటర్ విద్యార్థులంతా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరాలని పొందూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గురుబిల్లి కృష్ణవాసుదేవరావు, జి.సిగడాం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అన్నా శామ్యూల్ అన్నారు. స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులకు గురువారం అవగహన కల్పించారు. డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలతోపాటు నాణ్యమైన విద్య, ప్రతీ విద్యార్థికి ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుందన్నారు. సుదూర ప్రాంతాల విద్యార్థులకు వసతి సౌకర్యం కూడా ఏర్పాటు చేసిందన్నారు. పొందూరు డిగ్రీ కళాశాల అధ్యాపకులు డి.రవి, కె.సూర్యరావు, ఎ.శ్రీదేవి, ఎం.మాధురి, సింహాద్రి రమాదేవి, ఎం.రమేష్ కుమార్, ఎస్.గణపతిరావు పాల్గొన్నారు.

### సాక్షిత్‌కు కలెక్టర్ అభినందన



సాక్షిత్‌ను అభినందిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్ వేదికగా ఈ నెల 2 నుంచి 4 వరకూ జరగనున్న 37వ జాతీయ సబ్ జూనియర్ కొర్గీ చాంపియన్‌షిప్ పోటీలకు శ్రీకాకుళం నగరానికి చెందిన జామి సాక్షిత్ ఎంపిక కావడం పట్ల కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ గురువారం అభినందించారు. ఇటీవల నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో సాక్షిత్ సత్తాచాటి గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకి ఎంపికయ్యాడు. పోటీలకు బయలుదేరే ముందు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కలెక్టర్‌ను కలిశాడు. సాక్షిత్‌ను అసోసియేషన్ ప్రతినిధులు తైక్వాండో శ్రీను, నౌపడ విజయ్ కుమార్, వైశ్యరాజు మోహన్, గిడుతూరి వెంకటేశ్వరరావు, ఎం.సుధీర్ వర్మ, బలభద్రుని రాజా, కంఠ వేణు, గురుగుబెల్లి ప్రసాద్, బెవర జ్యోతిప్రసాద్, వాంద్రంగి శ్రీనివాసరావు అభినందించారు.

# బదిలీల పర్వం

- మున్సిపల్ కమిషనర్‌గా తమిమ్ అన్సారియా



కమిషనర్ తమిమ్ అన్సారియాకు పుష్పగుచ్ఛం అందిస్తున్న టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్‌కుమార్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా తమిమ్ అన్సారియా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో పనిచేసిన కమిషనర్ చల్లా ఓబులేష్ నుంచి చార్జ్ తీసుకున్నారు. కమిషనర్ అన్సారియాకు పలువురు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

- సుడా వైస్ చైర్మన్‌గా చల్లా ఓబులేసు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన చల్లా ఓబులేసును సుడా వైస్ చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. కమిషనర్ స్థానంలో తమీమ్ అన్సారియాను నియమించింది. ఇప్పటివరకు సుడా ఇన్‌చార్జి వైస్ చైర్మన్ ఉన్న జేసీ నవీన్ రెగ్యులర్ విధులు నిర్వర్తించనున్నారు.

- తహసీల్దార్లకు పోస్టింగులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో తహసీల్దార్లకు బదిలీలు జరిగాయి. విశాఖ, విజయనగరం జిల్లాల నుంచి కొత్తగా జిల్లాకు తహసీల్దార్లు రాగా.. వీరికి కలెక్టర్ పోస్టింగ్ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. వీరు తక్షణం విధుల్లోకి చేరాలని ఆదేశాలు జారీ చేశారు. కె.వి.ఈశ్వరరావు(ఏఓ, కలెక్టరేట్ శ్రీకాకుళం), బి.కూర్మనాథరావు(కలెక్టరేట్ సి-సెక్షన్ సూపరింటెండెంట్), ఎ.మనోరంజని(కలెక్టరేట్ డి-సెక్షన్ సూపరింటెండెంట్), పి.రామారావు(కలెక్టరేట్ ఈ-సెక్షన్ సూపరింటెండెంట్), బి.టి.వి.రామారావు (కలెక్టరేట్ హెచ్-సెక్షన్ సూపరింటెండెంట్), ఎన్.నరసింహమూర్తి(ఏఓ, ఆర్డీవో, శ్రీకాకుళం), బి.నాగరాజు(ఏఓ, సబ్ కలెక్టరాఫీస్, టెక్కలి), జె.సూర్యనారాయణ (ఏఓ ఆర్డీవో కార్యాలయం, పలాస), పి.లక్ష్మీదేవి( తహసీల్దారు, కేఆర్ఆర్‌సీ, ఆర్డీవో, శ్రీకాకుళం), జె.తారకేశ్వరి (తహసీల్దారు, కేఆర్‌ఆర్‌సీ, సబ్ కలెక్టరేట్, టెక్కలి), ఎంవీకేఎస్ రవి(స్పెషల్ తహసీల్దారు, శ్రీకాకుళం), బి.వి.రాణి(తహసీల్దారు, శ్రీకాకుళం), డి.వీరభద్రరావు (తహసీల్దారు, గార), జె.రమేష్‌బాబు(ఎచ్చెర్ల), పి.కనకారావు(రణస్థలం), బి.రవికుమార్(జి.సిగడాం), ఎ.ఆదిలక్ష్మి (లావేరు) బాధ్యతలు స్వీకరించారు.

- కొత్త ఎంపీడీఓల రాక



శ్రీకాకుళం రూరల్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న సతీష్

అరసవల్లి/గార/శ్రీకాకుళం రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పలు మండలాలకు కొత్త ఎంపీడీఓలను నియమించారు. స్థానిక ఎంపీడీఓలను ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. కొత్త ఎంపీడీఓలు గురువారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయను, జెడ్పీ సీఈఓ ఆర్.వెంకట్‌రామన్‌ను వారంతా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు బి.కల్యాణి(గార), ఎం.సతీష్(శ్రీకాకుళం), కె.రామకృష్ణ రాజు(జి.సిగడాం), జి.భాస్కరరావు(లావేరు) తదితరులు పాల్గొన్నారు.

**జేఆర్‌పురం ఎస్‌ఐగా బాధ్యతల స్వీకరణ**

రణస్థలం: జే.ఆర్.పురం ఎస్‌ఐగా కూన గోవిందరావు గురువారం విధుల్లో చేరారు. ఇచ్ఛాపురం టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి జే.ఆర్.పురం బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన జి.రాజేష్ కంచిలి పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

## క్రీడా పోటీల విజేతలకు సన్మానం



గిరిధర్‌రావు, సురేష్‌లను అభినందిస్తున్న క్లబ్ ప్రతినిధులు, క్రీడాకారులు

శ్రీకాకుళం న్యూకాలనీ: క్రీడలు, వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జేకేసీ సంస్థ అధినేత జల్లేపల్లి గిరిధర్‌రావు అన్నారు. జనవరి 28న విజయవాడలో ఫన్ టైం క్లబ్ ఆధ్వర్యంలో ఏపీ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ పోటీల్లో గిరిధరరావు, ఎం.వి.సురేష్‌లు పతకాలు, ట్రోఫీలు సాధించిన సందర్భంగా కాస్మో పొలిటన్ క్లబ్ ప్రాంగణంలో గురువారం ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ సురంగి మోహన్‌రావు, జాయింట్ సెక్రటరీ డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, ట్రెజరర్ జి.సత్యంనాయుడు, వీవీఎస్ఎస్ మూర్తి, ఏ.సెల్వన్, ఏటీఓ పి.గోగరాజు, ఎంపీ రమణలు, టీటీ కోచ్‌లు కణితి అనిల్, ఈశ్వరాజి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహం



ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న అంధవరపు సూరిబాబు

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించి, మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర పోటీలను నిర్వహిస్తున్నారని కళింగ వైశ్య, భేరి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని 48 సచివాలయాల పరిధిలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర మ్యాచుల్లో బెస్ట్ బ్యాటర్(బ్యాట్స్‌మెన్)గా నిలిచిన పవన్‌కుమార్, బెస్ట్ బౌలర్‌గా నిలిచిన పిట్టా గురుచరణ్‌లకు చెరో రూ.5వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని సూరిబాబు గురువారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పిల్లల నీలాద్రి, బాస్కెట్‌బాల్ కోచ్ జి.అర్జున్‌రెడ్డి, కెప్టెన్ రవి తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు అన్నదానం



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):అనాథలకు అన్నదానం చేస్తున్న ద్వారపు అజిత్



జి.సిగడాం: ఆనందపురంలో అన్నదానం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న అని రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షుడు ద్వారపు అజిత్ అన్నారు. గురువారం అజిత్ పుట్టినరోజు సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని ఎల్‌బీఎస్ కాలనీలో ఆయన నివాసంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. బెహరామనో వికాస కేంద్రంలో అనాథలు, దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అరసవల్లి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు ద్వారపు అనురాధ, పిల్లల రామకృష్ణ, కుదురెల్ల అప్పారావు, కాశిన ప్రసాదరావు, మీనా సాయిప్రసాద్, మురళీకృష్ణ, అంధవరపు రమేష్, గోపిశెట్టియ్ శ్రీనివాస్, తెలగ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

జి.సిగడాం: మండలంలోని ఆనందపురం, జి.సిగడాం, గెడ్డకంచరాం, చంద్రయ్యపేట, దేవరవలస, పెంట గ్రామాల్లోని బాబా ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆనందపురంలో 100 అడుగుల షిర్డీ సాయి మహాస్థూపం వద్ద దవళపేట గ్రామానికి చెందిన పేడాడ స్వాతినాయుడు ఆర్థికసాయంతో అన్నదానం ఏర్పాటు చేశారు.